


పద్మాపురం ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు తనకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు వచ్చిన ఆర్డర్స్ చూస్తూ మురిసిపోయింది పద్మావతి. పద్మాపురం గురించి చాలా గొప్పగా విన్నది ఆమె. ఒకప్పుడు వూరూ పేరూ లేకుండా వుండిన ఒకానొక పల్లెటూరు. ఈ నాడు ఓ మోస్తరైన పట్టణంలా మారి "పద్మాపురం"గా మారిపోయిందట. ఆమె వూహల్లో పద్మాపురం అంటే మరో శాంతినికేతన్ అని. అంచేత తనకు పద్మాపురానికి ట్రాన్స్‌ఫర్ అయిందని తెలిసి ఆమె సంతోషానికి మితిలేకపోయింది. ఆ రాత్రంతా హాయిగా వూహల్లోనే కాలం గడిపేసింది.

తనకుమాత్రం ఎవరున్నారుగనక? తప్పు ప్రేమిం[illegible] పెళ్ళాడిన భర్త శ్రీహరి. విధి దృష్టి దోషాని? బలైపోయాడు. తను తిరిగి పెళ్ళాడాలనుకుంటే అడ్డుచెప్పేవారు గానీ, విమర్శించేవారు గానీ ఎవరూ లేరు. అయినా ఎందుచేతో తనకు పునర్వివాహం చేసుకోవాలని లేదు. ఈ వైద్యవృత్తితో పేదలకూ, రోగపీడితులకూ సేవ చేస్తూ జీవితాంతం మనసున్న మనిషిగా బ్రతకాలన్నదే తన ధ్యేయం. తన ఆదర్శం ఆచరణలో పెట్టుకొనేందుకు "పద్మాపురం" చక్కటి ప్రదేశం.

పద్మాపురం పొలిమేరవద్ద బస్సుదిగిన పద్మావతికి పద్మారావు పంపిన రెండెడ్లబండి, ఇద్దరు పాలేళ్ళు స్వాగతం పలికారు. సూట్‌కేసులూ పాత్రసామానువున్న పెట్టెలూ, కొద్దిపాటి ఫర్నిచరూ, హోల్డాల్ అన్నీ బండిలో జాగ్రత్తగా అమర్చి, మెత్తటి గడ్డిపై తివాచీ పరిచేసి "ఇక కూర్చోండి డాక్టరమ్మగారూ!" అన్నాడు పాలేరు వీరన్న.

బండి జోరుగా పోతోంది. బండి తోలుతున్న వీరన్న వెంట వస్తున్న పుల్లయ్య వంతుల వారీగా కబుర్లు చెబుతున్నారు.

'మీకంటే ముందుగా ఇక్కడుండి వెళ్ళిన డాక్టరమ్మగారి దగ్గరుండే వంటమనిషి నౌకరూ, ఇక మీదగ్గరుంటారమ్మగారూ! మీకేలాటి ఇబ్బందులూ వుండవు .. మా అయ్యగారు ... పెద్దయ్యగారు ... అదేనండి పద్మారావుగారు ... మీకేం కావాలన్నా చిటికెలమీద సమకూరుస్తారు. అసలా మహాప్రభువు తలుచుకోబట్టే పూనుకోబట్టే కదా ఈ గ్రామం ఈనాడు ఇంత అందంగా, పట్టణంలా వెలిగిపోతున్నది!"

వాళ్ళిద్దరి యాసభాషలో [illegible] భావార్థంగల కబుర్లు అనేకం దొర్లిపోతున్నాయి. గ్రామంలో బండి అడుగుపెట్టగానే ముందుగా కనిపించేది ఎత్తైన మేడ ... "పద్మనిలయం" అన్న బోర్డు. రెండుషేప్‌లో అందంగావున్న ఆ 'పద్మనిలయం' పద్మారావుగారిదని తెలుసుకోటానికి ఎక్కువకాలం పట్టలేదు పద్మావతికి.

"ఈ రోజంతా మీరు మా ఇంట్లోనే వుండండి. హాస్పిటల్ కాంపౌండులోనే మీ కోసం చిన్న ఇల్లు కేటాయించబడివుంది. మా నౌకర్లు మీ సామాన్లు అక్కడ సర్దేస్తారు. రేపు వెళ్దురుగాని." ఆదరంగా స్నేహపూర్వకంగా చిరునవ్వు నవ్వుతూ అలా చెబుతున్న పద్మారావు వేపు క్షణకాలం చూస్తూ నిల్చుండిపోయింది పద్మావతి. ఆరడుగుల పొడవూ తెల్లని ఛాయతో హుందాగా వున్న పద్మారావులో రాజదర్పం వుట్టిపడుతోంది.

కొత్త డాక్టరుకు స్వాగతం చెప్పటానికి పరిచయం చేసుకోటానికి కాలేజి ప్రిన్సిపాల్, కాన్వెంటు ప్రిన్సిపాల్, హైస్కూలు హెడ్‌మాస్టర్, ఎలిమెంటరీస్కూలు హెడ్‌మిస్ట్రెస్, టీచర్లు, లెక్చరర్సు, హాస్టల్ వార్డెన్, అందరూ వచ్చారు. పేరు పేరునా అందర్నీ పరిచయం చేశాడు పద్మారావు. చివరిగా అన్నాడతడు. 'డాక్టరు పద్మావతిగారూ! నాగురించి గొప్పలు నేను చెప్పుకోదల్చుకోలేదు. కానీ ఒక విషయం మాత్రం చెబుతాను. నా ప్రతిభ కప్పుకోకుండా, [illegible] రాష్ట్రస్థాయిలోని ప్రతిష్ఠనూ పెంచింది. ఈ గ్రామానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చాను. పద్మారావింట్లో నిర్మించబడిన ఈ గ్రామం. నా దృష్టిలో అరవిచ్చిన ఓ పద్మం. ఇందులోని ప్రతిదళమూ, నేనూ మమకారంతో పెంచుకొన్నవే. మీరూ ఈ పద్మంలోని ఓ దళంగా మారి, దీనికి మరింత వన్నెతే

మంది ఆడపిల్లల్ని పెళ్ళి చేస్తాడు. అంతే ఇక వారిలో అణచబడివున్న బలహీనతలూ, రాక్షస ప్రవృత్తులూ అన్నీ ఇక్కడ పురివిప్పుకుంటాయి ఫలితం నాలాంటి కాంతలాటి సుబ్బులులాటి ఎందరో కన్యలు ఇలా బలిచేయబడుతుంటారు ..ఇది సాగుతున్న చరిత్ర... దీనికి ఫుల్‌స్టాప్ అన్నది ఎక్కడో ఎప్పుడో నాకు తెలియదు . పాపం అమాయకురాలు సుబ్బులు ..భయంతో మతి పోగొట్టుకుంది .." మేరీ వెక్కి వెక్కి ఏడవసాగింది.. కాంత ముఖం తిప్పుకుంది పద్మావతి తల గిర్రున తిరగసాగింది ..

'మరి మీరెందుకు రిపోర్టు చేయకూడదు " అంది ఆవేశంగా, ఉబుకుతున్న కన్నీళ్ళు పైటకొంగుతో తుడిచేసుకుంటూ

కాంత పకపకా నవ్వింది ..

"ఎవరికి రిపోర్టు చేయమంటావు? నిన్న చూశావుగా? ఆ పెద్ద ఆఫీసరు - రాజకీయ నాయకులూ - పద్మారావుగారి విందులు తిని చూశారు ..ఆయన్ని నారాయణుడని చరిత్రలో సువర్ణాక్షరాలతో రాసేశారు అయనగారి పేరు చరిత్ర పుటల్లో స్థిరించేసే ఏర్పాటు చేశారు .. ఇక అలాటి వారికి, పద్మారావుగారిపై రిపోర్టు యిచ్చి నేం సాధించేదేమిటి?

మీకు తెలీదు డాక్టర్ పద్మారావుగారి పలుకుబడి ఆయనగారి తెలివితేటలు ఈ పద్మాపురం ఓ అభేద్యమైన కోట పోస్ట్‌మాస్టర్ పోలీసు స్టేషన్ .. ఒకటేమిటి? పద్మాకాలనీలోవున్న ఈ గ్రామంలోని ప్రతిరేకులోని ప్రత్యణువూ అయనగారి గుప్పిటలో వుంది ..తనకు వ్యతిరేకంగా రిపోర్టు తయారైనట్టు తెలియగానే అది పోస్టులో పైకి వెళ్ళకుండా కట్టుదిట్టం చేస్తాడు పద్మారావు. అథవా వెళ్ళినా పైవారంతా ఆయనగారి 'విందుల' మజాలు మరిగినవారు కావటంవల్ల - ఆ రిపోర్టు బుంగాళిలా అవుతుంది ఫలితం రిపోర్టు చేసిన వాడు సాలెగూటిలో చిక్కుకున్న పురుగుల్లా పద్మారావుగారి పాదాల క్రింద నలిగి నాశనమై పోతాడు '

కాంత చివాలున వెళ్ళిపోయింది కన్నీళ్ళు ఆపుకుంటూ.

ఎవరి డ్యూటీల్లోకి వారు వెళ్ళిపోయారు... పద్మావతి రక్తం గడ్డకట్టుకు పోయినట్లయింది

సుబ్బులు వుండి వుండి పలకరిస్తోంది. మధ్య మధ్య కోమాలో వుంటోంది. ఆ సాయంత్రం పద్మారావువెంట ఇరవై మందిబలగంతో హాస్పిటల్‌కు వచ్చాడు...

'డాక్టర్ ఎంత ఘోరం జరిగిందండీ ఈ పసిబిడ్డను నాశనంచేసిన వాళ్ళెవరో అంతు తేలుస్తాను ... కానీ మీ శాయశక్తులా ప్రయత్నించండి. అవసరమైన మందులన్నీ వాడండి ఏవైనా కావలిస్తే. నాకారులో. నామనుషుల్ని పంపితెప్పిస్తాను. వ్రాసిఇవ్వండి డబ్బుకు వెనుకాడొద్దు. వైద్యలోపం రానివ్వవద్దు. ఈ సంస్థలూ, ఇందులోని పిల్లలూ...ఈ పద్మంలోని దళాలని మీరు మర్చిపోకండి!" అన్నాడు ఖద్దరు కండువాతో కన్నీళ్ళు తుడుచుకుంటూ

ఆ సమయంలో పద్మారావుకలా చూస్తుంటే, దావానలంలోని అందమైన నీలిరంగు గుర్తుకు వచ్చింది పద్మావతికి

ఆ రాత్రి అలా పలవరిస్తూనే మరణించింది సుబ్బులు

మరునాడు సుబ్బులు మరణానికి సంతాప సూచకంగా సభజరిగింది అన్ని సంస్థలూ మూసివేయబడ్డాయి. పద్మారావు అధ్యక్షత వహించాడు సభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు

'సుబ్బులు జీవితాన్ని బలికొన్న అమర్కుడ్లను భగవంతుడు ఏనాటికీ క్షమించడు. వారెవరో ఆచూకీతీసి. వారిని కఠిన శిక్షలపాలు చేసేంతవరకూ నాకు నిద్రపట్టదు.." అని వాపోయాడు పద్మారావు.

సుబ్బులు అమ్మమ్మకు ఐదువందల రూపాయలు 'విరాళం'గా ఇచ్చాడు .. సభలో ఆక్రోశంగా అరుస్తూ ఏడుస్తూ ప్రవేశించిన ఆ వృద్ధురాలిని జాగ్రత్తగా బయటికి పంపివేశారు పద్మారావు నౌకర్లు. 'పాపం మనవరాలి మరణంతో మతి చలించింది! నిజానికి మంచివాళ్ళకే మతి చలించే సంఘటన!' అంటూ సభ చాలించాడు...

ఆరోజు రాత్రి పక్కమీద పడుకున్న పద్మావతికి నిద్ర పట్టలేదు. చనిపోయిన సుబ్బులూ... దారుణంగా హింసించబడి... ఆ అమ్మాయి వెర్రికేకలూ... పిచ్చిచూపులూ... కాంత, మేరీల మాటలూ చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి వుండి... వుండి... సాయంత్రం తనూ మేరీ అలా షికారుగా చెరువుగట్టుకువెళ్ళారు. మనస్సుబావుండని తన మనస్సు అలా ఏకాంతాన్ని కోరుకుంది...

ఎత్తుగావున్న చెరువుగట్టుమీదకూర్చున్నారిద్దరూ. సాయం సంధ్యలో దూరాన కనిపిస్తున్న ఊరంతా వలయాకారంలో. అందమైన ఎర్ర తామర పూవులా కనిపిస్తోంది కాలేజి కాన్వెంటు. హాస్పిటల్, క్రొత్తగా కడుతున్న అనాథ శరణాలయ భవనం . అన్నీ పద్మంలోని రేకుల్లా అందమైన డిజైన్స్‌లో కనిపిస్తున్నాయి...

'మేరీ! ఏమిటిదంతా? నాకేమిటో అయోమయంగా వుంది" అంది తను దిగులుగా.

"...అవును ... మనసున్న ఎవరికేనా అలాగే వుంటుంది డాక్టర్! మనసూ శరీరమూ చచ్చి. జీవచ్ఛవాల్లా మారిపోయిన మాకుమాత్రం మామూలయిపోయింది ఇదంతా! "మేరీ కళ్ళల్లో బాధ.

# శ్రీ గిడుగు సీతాపతి సంస్మరణ

తెలుగు సాహిత్య లోకంలో ప్రముఖ విమర్శకుడూ, వ్యావహారిక భాషావాదీ పండితుడూ అయిన డాక్టర్ గిడుగు సీతాపతిగారు 94వ ఏట ఉస్మానియా ఆస్పత్రిలో ఏప్రిల్ 11న కన్నుమూశారు.

ఆయన గుండె జబ్బుతో మార్చి నెలలో ఆస్పత్రిలో చేరారు

ఆయనకిద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

ఆయన వ్యావహారిక భాషోద్యమ నాయకుడైన శ్రీ గిడుగు రామమూర్తి కుమారుడు ... ఆయనకూడా తండ్రిలాగానే వచన రచనలో వ్యావహారిక భాషను ఉపయోగించు విధానాన్ని తన చిన్నతనం నుంచి కృషి చేశారు ఆనాటి గ్రాంథిక భాషావాదులు వ్యావహారిక భాషపై పెద్ద దండయాత్ర లేవదీసినా, వారి విమర్శలకు సరైన రీతిలో సమాధానంచెప్పి, వ్యావహారిక భాషోద్యమాన్ని నిలబెట్టగలిగారు వీరిద్దరూ

ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాలలోగల గిరిజనుల భాషయందు ఆయనకు ప్రత్యేక ఆసక్తి అందువలన ఆయన గిరిజనుల భాషను పరిశీలించి పరిశోధించి. 14 ల డాక్టర్ ఆఫ్ లిటరేచర్ సాధించారు వాషింగ్టన్‌లో గల అంతర్జాతీయ అకాడమీ సంస్థ ఆయనకు డాక్టరేట్ యిచ్చి సత్కరించింది.



ఆయన బాలగ్రంథాలు రచించారు. ఆయన తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులో రచించారు. ఆ గ్రంథం కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురించింది. ఆయన రచించిన 'తెలుగు ఛందస్సు' అను పుస్తకానికి ఆంధ్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము సంపాదకుల్లో ఆయన ఒకరు.

ఆ విధంగా ఆయన తెలుగు భాషకు చిరస్మరణీయమైన సేవ చేసిన పండితుడు.

ఆయన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో 1895 జనవరి 23వ తేదీన జన్మించారు.

ఆయన రచయితే గాక నటుడు కూడా ఆయన బాల్యం పర్లాకిమిడిలో గడిచింది చిన్ననాడు నాటకాలందు ఆసక్తి ఏర్పడి. నాటకాలలో నటించేవాడు. ఆయన కొద్ది సినిమాల్లో నటించాడు.

ఆయన మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని వెలితి. ఆయనకు 'ప్రగతి' శ్రద్ధాంజలి ఘటిస్తోంది.

నిస్సహాయత, కోపం, జుగుప్స కలగాపులగంగా మిలమిల లాడిపోతున్నాయి

'అలా చూడండి డాక్టర్ ! ఆ పద్మాన్ని ... ఈ పద్మాపురాన్ని చూడండి. దీనిక్రింద ఎంత మకిలి, ఎంత బురదవుందో గమనించండి ... ఆ పద్మాన్ని అందుకోవాలని కాలుపెట్టిన ప్రతి ఒక్కరూ ఆ బురదలో, ఆ ఊబిలో కూరుకుపోక తప్పదు .

మీకు తెలీదు డాక్టర్ ... కానీ ఇక్కడ పుట్టి పెరిగిన నాకు తెలుసు ఈ పద్మాపురం ... పద్మారావు ... పద్మానిలయం ... అసలు స్వరూపం !

నాలుగెకరాల మెట్టమాత్రం వున్న పద్దయ్య - పద్మారావుగా మారిపోయాక, ఎన్నెన్ని పనులు చేశాడు ఎందరో విద్యార్థులకూ, విద్యార్థినులకూ స్కాలర్‌షిప్పులు ఇప్పించి - అందులో సగంవంతు మాత్రం ఆ పిల్లలకిచ్చి - మిగతాది "పద్మనిలయం" పునాదులకు సరిపోయిందనేది ఎందరికి తెలుసు ? తెలిసినా ఏం చేయగలరు ? ఎన్నో గ్రాంట్లు విద్యాసంస్థల బిల్డింగ్స్‌కని సంపాదించి —ఇంజనీరింగ్ ఆఫీసర్స్‌ను కొందరిని- ఉబ్బులాంటి ఎరలతో సంతృప్తిపరచి .. మిగిలిన లాభాలతో "పద్మనిలయం" అందంగా రూపొందించాడనేది-ఆ గెస్ట్‌హౌస్‌లో బలియైన నాటోటి కొందరు కన్యలకు మాత్రమే తెలుసు !

ఎవరేనా గొప్పవారు తనిఖీగా వచ్చినప్పుడు మాత్రం హాస్టల్ పిల్లలకు సరైన భోజనం అమరుతుందని, మిగతా రోజుల్లో నూకలగంజిలాంటి అన్నం, పులుసనబడే పిల్ల కాలువపాత్రలో మాత్రమే ఇవ్వబడతాయని నిజం వ్రాసేదెవరు ! వ్రాసినా నమ్మేదెవరు ! నమ్మినా తగిన చర్యతీసుకొనే దెవరు ?

ఊరంతా పద్మాకారంలో రూపొందేలా చేయించాడు. ఈ సంస్థలూ ఈ వ్యక్తులూ అన్నీ పద్మంలోని దళాలంటాడు పద్మారావు నాలుగెకరాల మెట్ట ఈనాడు నాలుగువందల ఎకరాలుగా పెరిగింది ! 'ఉమ్మడి వ్యవసాయం" పేరుతో ఉబ్బుల అమ్మమ్మలాటి ఎందరి పట్టా భూములో తన సొగ్గుక్రిందుకు తెచ్చుకుని-మంచిగా బుజ్జగించి కొత్తకొత్త రకాల పంటలూ, అందుకు మళ్ళీ ప్రభుత్వంనుంచి లోన్లూ సౌకర్యాలూ గ్రాంటులూ పొందుతూ...విరాట్రూపం ధరించిన - పద్మారావుగారి విశ్వరూపం మాకు తెలుసు.

ఈ పద్మాపురంలోని ప్రజానువు పద్మారావు కాళ్ళక్రింద ధూళిగా మారిపోయిందివాడు ఆ ధూళికణాలన్నిటినీ 'దళాలు' అంటాడు పద్మారావు. ఆ దళాలన్నీ ఈ పద్మంయొక్క కాండాన్ని అంటిపెట్టుకుని వుండక తప్పదు రాలిపోతే వాడిపోవాల్సిందే ! అంచేతే అన్నీ తెలిసీ ఏమీ తెలియనట్లు మూగులలా మసులుకోవటం నేర్చుకొన్నాం .

ఆవేశంగా మేరీ ఇంకా ఎన్నెన్నో చెప్పింది. ఇది ..ఇది... పద్మవ్యూహం .. చిన్నప్పుడు "అభిమన్యుడి వధ" కథ చెబుతూ బామ్మ ముగ్గుతో "పద్మవ్యూహం' బొమ్మ వేసి చూపింది తనకు. అది సరిగ్గా ఇలాగే ఈ పద్మాపురంలానే వున్నట్లు అనిపించింది. అనాడు ఆ పద్మవ్యూహంలో అడుగెట్టిన అభిమన్యుడు బయటికి వచ్చే దారితెలియక చనిపోయాడు . ఈనాడు పద్మాపురమనే పద్మవ్యూహంలో చిక్కడి పోయిన తను...? తనే మౌనంగా...

• • •

[illegible] తలుపు చప్పుడు .. ఉలిక్కిపడి లేచి కూర్చుంది పద్మావతి అలోచనలన్నీ ఎక్కడివక్కడ ఎగిరిపోయాయి. ఈ రాత్రప్పుడు ఎవరు వచ్చారు? నౌకరూ, సనిమనిషీ, పద్మారావు కబురుపై సాయంత్రమనగా వెళ్ళారు. ఇందాకా రాలేదు

పద్మావతిగుండె గడగడలాడటం మొదలెట్టింది మెల్లగా ధైర్యం చిక్కబట్టుక తలుపు తీసింది "ఎవరూ" అంటూ ఎదురుగా నిల్చునివున్న వ్యక్తినిచూసి నిర్ఘాంత పోయింది

పద్మారావు మత్తుగా, ఎర్రగా...అగ్నిలాటి ఆకలిగొన్న చూపులతో నిల్చుని వున్నాడు...

ఆపాదమస్తకం కంపించిపోయింది పద్మావతి "మీరు...మీరు... మరిమాటలు పెగల్లేదు.

నేనే కంగారుపడకు. భయంలేదు." బహుశా మోతాదు మించలేదేమో మాట స్పుటంగానే పలికింది.

" .. నా పేరు పద్మారావు .. నీ పేరు పద్మావతి... మన ఈ కోటపేరు పద్మాపురం . ఈ పద్మ వ్యూహానికి .. సారీ.. , ఈ పద్మ నగరానికి .. నిన్ను రాణిని చేస్తాను. ఈ కోటదాటి ఈ రహస్యం బయటికి వెళ్ళదు, వెళ్ళినా పర్వాలేదు. నువ్వు విధవవు . నేను వివాహితుడినే అనుకో. అది. నా భార్య... పద్మజ... జబ్బుతో తీసుకొంటోంది... బహుశా త్వరలోనే చస్తుంది అదికాగానే నిన్ను పదిమంది ఎదుటా పెళ్ళాడేస్తాను . మన ఆదర్శవివాహం పత్రికలన్నిటిలో ప్రముఖ వార్తగా వేయిస్తాను "పద్మనిలయం నీ చేతుల్లో పెడతాను.. కాదంటే .. నీకీ కీర్తి అయాచితంగా లభిస్తుంటే మోటా లద్దకు .నువ్వు నన్ను కాదని. ఇక్కడ వుండలేవు బయటికి వెళ్ళలేవు . ఆలోచించుకో. ..'

అతగాడి చేతులు కబంధుడి హస్తాల్లా పెరుగుతున్నట్లు తోచిన పద్మావతి కెవ్వున అరిచింది. దగ్గరలో ఎవరివో అడుగుల సవ్వడి క్షణకాలం వెనక్కు తగాడు పద్మారావు

ఈ క్షణమేదో గాభరా పడుతున్నావ్ బాగా ఆలోచించుకో ... భయం వదిలాక కబురు పెయ్యి ..'

'ముందు మీరు వెళ్ళండి . ఏడుస్తూ అరిచింది పద్మావతి .

పద్మారావు వెళ్ళిపోయాడు. అంత త్వరగా అతగాడు వెళతాడని వూహించుకోలేదామె కసిగా, కూలబడి, నిస్సహాయంగా, మోకాళ్ళ మీద తలపెట్టుకు ఏడుస్తూ కూర్చుండిపోయింది

తలమీద చెయ్యివేసి మృదువుగా రాస్తున్న చల్లని స్పర్శతో, తలెత్తి చూసిన పద్మావతి ఆశ్చర్యపోయింది.

కాంపౌండర్ జాన్, అతగాడి [illegible] కాంత "తమ్ముడూ " వెక్కిళ్ళతో మరిమాట పెగల్లేదు.

"ఏడవకు ! ఈ సమయంలో నువ్వు డాక్టర్‌వు కావు. నేను కాంపౌండర్‌నూ కాను ... నా సోదరివి నువ్వు నీ తమ్ముణ్ణి నేను ఎన్ని ఘోరాలో ఈ కళ్ళతో చూశాను. ఎందరు నీలాటి సోదరిలు బాధతో గుండె మండిపోతూ సహించాను. భయంలేదు. నేను నిన్ను ఈ పద్మవ్యూహంలో నుంచి బయటకు నడిపిస్తాను ... పద్మారావు నన్నేమీ చెయ్యలేడు. కారణం కాంతకు అతగాడు చేసిన ఘోరానికి- ఏనాడో ఓనాడు నేను ప్రతీకారం చేస్తానన్న భయం అతగాడి అంతరాంతరాలలో బలంగా వుందని నాకు తెలుసు నన్ను వదిలించుకొనే మార్గంకోసం అన్వేషిస్తున్నాడు. పద .నిన్ను సురక్షితంగా బయటికి పంపుతాను. నీ సామాను తర్వాత పంపిస్తాను.. నేను. కాంతా వివాహం చేసుకుంటాం త్వరలోనే ..అందరం మరోచోట కలుద్దాం . ఈ పాప పంకిలంలో నీలాటి అమాయకురాలు వుండటం ..మంచిదికాదు. లే.. తొందరపడు మక్కో !"

నిర్లక్ష్యంగా . క్రూరంగా కనిపించే జాన్ కళ్ళలో నిజమైన మానవత్వపు నీడలు చూసిన పద్మావతి నిశ్చింతగా లేచి నిల్చుంది .

• • •

ఇదిజరిగిన ఆరేళ్ళతర్వాత ఆరోజు హాస్పిటల్‌కు వెళ్ళబోతూ అలవాటు ప్రకారం టేబిల్‌మీదున్న బాపూజీ దంతపు బొమ్మదగ్గర క్షణకాలం నిమీలిత నేత్రాలతో నిల్చుంది పద్మావతి.

డ్యూటీకి వెళ్ళబోతున్న కాంత పేపరు పట్టుకు పరిగెట్టుకు నవ్వుతూ వచ్చింది.

'ఇది చూశారా డాక్టర్ ! పద్మారావుగారికి ... వారి సేవాపరాయణతకూ - మానవసేవకూ ... గుర్తింపుగా .. ప్రభుత్వంవారు బిరుదుప్రదానం చేశారుట త్వరలో పద్మాపురంలోనూ, ఇతర పెద్ద పట్నాల్లోనూ ఆయనగారికి సన్మాన సభలు జరుగుతాయట.. " పొట్ట చేత్తో పట్టుకుని పడీ పడీ నవ్వుతోంది కాంత అది నవ్వులా ధ్వనించటం లేదు ..దేశమాత వెక్కిళ్ళు పట్టి ఏడుస్తున్నట్లు ధ్వనించింది పద్మావతికి. పేపర్లోకి చూసింది .. పద్మారావు ఫుల్‌సైజు ఫోటో. [illegible] నవ్వుతున్నాయి. ఆ చక్కటి [illegible] అమాయకత వెదజల్లుతున్నాయి. ఆ నిండైన విగ్రహం [illegible] పెట్టింది .

పద్మావతికి నవ్వురాలేదు బాధకలుగలేదు. ఆశ్చర్యం అసలే కలుగలేదు బాపూజీ దంతం బొమ్మకేసి దృష్టి మరల్చుకుంది ఆమె మనసు మూగగా ఇలా అర్థించింది

'బాపూ మళ్ళీ నేవు మా దగ్గరకు ఒక్కసారి రావూ !'

★